నవతా ఆర్ట్స్

పంతులమ్మ

నిర్మాత: యన్. కృష్ణంరాజు దర్శకత్వం: సింగీతం శ్రీనివాసరావు



లక్ష్మి, దీప, గిరిజ, నిర్మల, బేబీరాణి, రంగనాథ్, శరత్‌బాబు
రావి కొండలరావు, ప్రదీప్‌కుమార్, జయభాస్కర్, కె.వి. చలం
కె. కె. శర్మ, విజయబాల, వంగా అప్పారావు, సూర్యచంద్రరావు

—: తెర వెనుక :—

కథ	–	నవత ఆర్ట్స్
మాటలు	–	డి. వెంకట్రామయ్య
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	–	బాలు మహేంద్ర
సంగీతం	–	రాజన్-నాగేంద్ర
పాటలు	–	వేటూరి సుందరరామమూర్తి
నేపథ్యగానం	–	ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, పి.సుశీల
కళ	–	కళాధర్
ఎడిటింగ్	–	డి. వాసు
దుస్తులు	–	పి. యస్. గాంధి
స్టిల్స్	–	శ్యాంప్రసాద్
మేకప్	–	ఎం. అర్జునరావు
నృత్యాలు	–	సుబ్రహ్మణ్యరాజు–శివ
సాంగ్ రికార్డింగ్	–	జెమిని – కోటేశ్వరరావు
		ప్రసాద్ – రామనాథన్
రీ-రికార్డింగ్	–	ప్రసాద్ – రామనాథన్
పబ్లిసిటీ	–	నంది ఆర్ట్స్ – నరసింహారావు
అసోసియేట్ డైరెక్టర్	–	కె. వి. కృష్ణయ్య
ప్రొడక్షన్	–	సంతానం, ఎం. బాలకృష్ణ
అవుట్‌డోర్ యూనిట్	1	శారదా ఎంటర్ ప్రైజెస్
స్టూడియో	–	వాహిని
సహ నిర్మాతలు	–	యమ్. సుబ్రహ్మణ్యంరాజు
		యస్. అచ్యుతరామరాజు

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం :
సింగీతం శ్రీనివాసరావు

నిర్మాత :
ఎస్. కృష్ణంరాజు

విడుదల : అన్నపూర్ణ

కథా సంగ్రహం

"పంతులమ్మ"

రాజేష్ ప్రముఖ సినీ కళాకారుడు. ఒక చిత్రంలో అతనికి సీతతో పరిచయం అయింది. అది క్రమంగా ప్రణయంగా మారి వివాహం వరకు ప్రయాణం చేసింది.

సీతా రాజేష్‌ల ప్రణయ ఫలితం కిరణ్‌గా రూపు రేఖలు దిద్దుకుంది.

అయితే చిరునవ్వులతో సాగిపోవాల్సిన సీతా రాజేష్‌ల జీవితానికి రాజేష్ అక్క అనసూయ అసూయ, మేకవన్నెపులి డాక్టర్ రావుల స్వార్థం ఆనకట్ట అయింది. చిలికి, చిలికి గాలివానై సీత చావుకి కారణం అయింది.

ఎప్పుడూ షూటింగులతో సతమతమయ్యే రాజేష్, కొడుకు ఆలనా పాలనా చూసేందుకు తన మిత్రుడి చెల్లెలు శారదను పంతులమ్మగా నియమించాడు.

పంతులమ్మ మంచితనం, రాజేష్ ఔదార్యం, కిరణ్ ఆప్యాయత ఆ ముగ్గురిని విడదీయరాని అనుబంధంతో బంధించింది.

సహజంగా అసూయకు బానిసైన అనసూయకి ఇది నచ్చలేదు. సూటి పోటి మాటలతో ప్రతిక్షణం పంతులమ్మ మనస్సు గాయపరుస్తూనే వచ్చింది.

అగ్నికి ఆజ్యం తోడైనట్లుగా డాక్టర్ రావు పాపిష్టికన్ను పంతులమ్మ మీదకూడా పడింది.

* ఆ విష వలయంలోంచి మంచికి మారుపేరైన "పంతులమ్మ" బైట పడగలదా ?

* రాజేష్, కిరణ్‌ల భవిష్యత్తు ఏమిటి ??

* మంచికి, చెడుకి జరిగే సంఘర్షణలో అంతిమ విజయం ఎవరిది ???

తర్వాత కథ వెండి తెరమీద చూసి తెలుసుకోండి !

● పాటలు ●

పాట 1 రచన: శ్రీశ్రీ పాడినవారు: యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

అంహో దుర్భరమాయె భారతము!
గర్వాంధుల్, దురార్భాట సం
రంహుల్ స్వార్థపరుల్ చరింతురిట!
వీరల్ సేయు ఘోరాలపై
సింహంబోయన లేచి సేనిక మహా
క్ష్వేళా ధ్వనిన్, వీరలన్
సంహారం బొనరించు శక్తివి - జగ
న్మాతా! ప్రసాదింపుమా.

పాట 2 రచన: వేటూరి సుందరరామ్మూర్తి
పాడినవారు: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఎడారిలో కోయిలా - తెల్లారని రేయిలా
పూదారులన్నీ గోదారికాగా - పాడింది కన్నీటిపాట
పల్లవించు ప్రతిపాటా బ్రతుకు వంటిదే
రాగమొకటిలేక తెగిన తీగ వంటిదే
ఎద వీణపై అనురాగమై - తలవాల్చి నిదురించు నా దేవత
కల అయితే శిల అయితే - మిగిలింది ఈ గుండెకోత
నా కోసమే విరబూసిన - మనసున్న మనసైన మరు మల్లిక
ఆ మనులే వేసవులై - రగిలింది ఈ రాలుపూత
రగిలింది ఈ రాలుపూత - విధిరాత చేత - నా స్వర్ణ సీత
కొన్ని పాటలింతే గుండె కోతలోనే చిగురిస్తాయి
కొన్ని బ్రతుకులంతే వెన్నెలతో చితి రగిలిస్తాయి
ఆ రూపమే నా దీపమై - వెలిగింది మూణ్ణాళ్ళ నూరేళ్ళుగా
వేదనలో వెన్నెలగా - వెలిగించి తన కంటిపాప
చలిమంటలే చితిమంటలై చెలరేగె చెలిలేని నా కౌగిట
బ్రతుకంటే మృతికంటె
చేదైన ఒక తీపిపాట - చేదైన ఒక తీపిపాట
చెలిలేని పాట - ఒక చేదుపాట

పాట 3 రచన : వేటూరి సుందరరామ్మూర్తి

పాడినవారు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఆమె : తేనెటీగ కుడుతుంటే తీపిగుంటదా
నువ్వు కన్ను కొడుతుంటే ఎన్నెలొస్తది - ఎన్నో వన్నెలొస్తది॥

అతడు : పూలజల్లు పడుతుంటే ఎల్లువొస్తదా
నువ్వు పక్కకొస్తుంటే పండగొస్తది - వయసే పంటకొస్తది॥
అయ్యారే వయ్యారమూగింది ఉయ్యాల
ఇయ్యాల నా వలపే నీ తలపు తియ్యాల
ఏసిందితడూ ఈలవేసింది గోల-నీజోడు కావాల నాతోడు రావాల

ఆమె : సందేళ నీసోకు జాబిల్లి కావాల - సీకట్లో నీసూపు పూలెట్టుకోవాల
నీవేడి నాకు ఓడి సల్లారేవేళ - నీ వాడిసూపుల్లో తెల్లారిపోవాల॥

అతడు : గోరింక తాకంగ నెలవంక సవ్వాల

ఆమె : గోరంత నీ ఎలుగు కొండంత కావాల

అతడు : ఆ కంటికీ కన్ను కాటుకై పోవాల

ఆమె : నీసూపు నాసూపు సుట్టాలుకావాల

అతడు : వానొచ్చి వరదల్లె నీవయసు పొంగాల

ఆమె : నేనొచ్చి వలపల్లె వాటేసుకోవాల

అతడు : నా యెండకే నీవు ఎన్నెల్లుకాయాల

ఆమె : కౌగిట్లో నా బ్రతుకు కడతేరిపోవాల ॥

పాట 4 రచన : వేటూరి సుందరరామ్మూర్తి

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

ఆమె : మానసవీణా మధుగీతం - మన సంసారం సంగీతం
సంసారం సంగీతం - సాగర మధనం అమృత మధురం
సంగమ సరిగమస్వర పారిజాతం ॥మానస॥

ఆమె : ఏ రాగమో ఏమో మన అనురాగం
వలపు వసంతాన హృదయ పరాగం
ఎదలోయలలో నిదురించిన నా - కోరిక పాడే కోయిల గీతం

అతడు : శత వసంతాల దశదిశాంతాల - సుమసుగంధాల భ్రమరనాదాల
కుసుమించు నీ అందమే - విరిసింది అరవిందమై
కురిసింది మకరందమే ॥మానస॥

అతడు : జాబిలికన్నా నాచెలిమిన్న - పులకింతలకే పూచిన పొన్న
కానుకలేమి నేనివ్వగలను - కన్నుల కాటుక నే నవ్వగలను
ఆమె : పాలకడలిలా వెన్నెల పొంగింది - పూలపడవలా నాతనువూగింది
ఏమల్లెల తీరాల నిను చేరగలను-మనసున మమతై కడతేరగలను
అతడు : కురిసేదాకా అనుకోలేదు - శ్రావణ మేఘమని
ఆమె : తడిసేదాకా అనుకోలేదు - తీరని దాహమని
ఇద్దరూ. కలిసేదాకా అనుకోలేదు - తీయనీ స్నేహమని
పెదవి నేనుగా పదము నీవుగా - ఎదలు పాడనీ ॥మానస॥

పాట 5 రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినది : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

సిరిమల్లె నీవే విరిజల్లు కావే - వరదల్లె రావే వలపంటె నీవే
ఎన్నెల్లు తేవే ఎదమీటి పోవే ॥సిరిమల్లె॥
చ॥ ఎలదేటి పాట చెలరేగె నాలో - చెలరేగిపోవే మధుమాసమల్లే
ఎలమావితోట పలికింది నాలో - పలికించుకోవే మదికోయిలల్లే
నీ పలుకు నాదే నా బ్రతుకు నీదే - తొలిపూత నవ్వే వనదేవతల్లే
పున్నాగపూలే సన్నాయిపాడే - ఎన్నెల్లుతేవే ఎదమీటిపోవే ॥సిరిమల్లె॥
చ॥ మరుమల్లె తోట మారాకువేసే - మారాకువేసే నీరాక తోనే
నీ పలుకుపాటై బ్రతుకైనవేళ - బ్రతికించుకోవే నీ పదముగానే
నా పదము నీవే నా బ్రతుకు నీవే - అనురాగమల్లే సుమగీతమల్లే
సన్నల్లుకోవే నాయిల్లునీవే - ఎన్నెల్లుతేవే ఎదమీటిపోవే ॥సిరిమల్లె॥

పాట 6 రచన ; వేటూరి సుందరరామ్మూర్తి
పాడినవారు ; సుశీల, బాలసుబ్రహ్మణ్యం

పండగంటి ఎన్నెలంతా సెందరయ్యా - అబ్బ
దండగై పోయింది సెందరయ్యా ॥పండగంటి॥
అతడు ; సలగాలి పాటవుంది సంపంగి తోటవుంది
ఆ యెనక సాటువుంది ఎనకసాటు మాటవుంది
ఇన్నున్నా నా సెంత సిన్నోడి లేకుంటే
ఎన్నెలేమి సేసుకోను సెందరయ్యా
ఈ ఏడి నేడ దాసుకోను సెందరయ్యా

ఆమె : సనజాజి పందిరుంది తొలిరోజు తొందరుంది
సోకైన వాడిసూపు సోకిసోకి సొదపెడుతుంది
ఇన్నున్నా నా సెంత సిన్నోడు లేకుంటే
ఎన్నెలేమి సేసుకోను సెందరయ్యా
ఈ వన్నెలేడ దాసుకోను సెందరయ్యా ॥పండగంటే॥

ఆమె : అద్దరాతి రవుతున్నాది నిద్దరేమొ రాకున్నాది
ఇద్దరుండి ఎవ్వరులేని ముద్దు ముచ్చటవుతున్నాది
అతడు : సుక్కబంతి పువ్వుపుంది సక్కదనం పక్కేసింది
సక్కిలిగిలి సంతకాడ జాతరేదో చెలరేగింది
ఆమె : ఇన్నున్నా నా సెంత సిన్నోడు లేకుంటే
అతడు : ఇన్నున్నా నా సెంత సిన్నాది లేకుంటే
అతడు : ఎన్నెలేమి సేసుకోను సెందరయ్యా
నా ఏడిసేడ దాసుకోను సెందరయ్యా
ఇద్దరు : పండగంటె ఎన్నెలంతా సెందరయ్యా - అబ్బ
దండగై పోయింది సెందరయ్యా

పాట 7 రచన : వేటూరి సుందరరామ్మూర్తి
పాడినది : సుశీల

మనసెరిగినవాడు మా దేవుడు శ్రీరాముడు
మధుర మధుర తర శుభనాముడు గుణధాముడు
ఎరిగినవారికి ఎదలో వున్నాడు - ఎరుగనివారికి ఎదుటే వున్నాడు
మానవుడై పుట్టి మాధవుడైనాడు
తలచినవారికి తారకనాముడు - పిలిచిన పలికే చెలికాడు సైదోడు
కొలువై వున్నాడు కోదండ రాముడు
మన తోడుగా నీడగా రఘురాముడు ॥మనసెరిగినవాడు॥

కరకుబోయను ఆదికవిని చేసినపేరు-గరళకంఠుని నోట తరలివచ్చినపేరు
ఇహపర సాధనకు ఇరవైన పేరు - శబరి ఎంగిలిగంగ తానమాడిన పేరు
హనుమ ఎదలో భక్తి ఇనుమడించిన పేరు
'రామ రామ' అంటే కామితమే తీరు
కలకాలము మమ్ము కాపాడు పేరు ॥మనసెరిగినవాడు॥

నవతా ఆర్ట్స్

పంతులమ్మ

నిర్మాత యస్. కృష్ణంరాజు దర్శకత్వం సింగీతం శ్రీనివాసరావు

